మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

భూ భారతిలో

సర్వేయర్ల పాత్ర కీలకం

శ్రద్ధగా శిక్షణ పొంది రైతులకు న్యాయం చేయండి..

శిక్షణ మెటీరియల్‌ను అందజేస్తున్న కలెక్టర్

నారాయణపేట, మే 26 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతిలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో లైసెన్స్‌డ్ సర్వేయర్స్ మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతిలో నిరుద్యోగ లైసెన్సుడ్ సర్వే శిక్షణ పొందేందుకు జిల్లాలో ఐటిఐ, సివిల్ ఇంజనీరింగ్ చేసిన నిరుద్యోగులను ఎంపిక చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లాలో మొదటి బ్యాచ్ కింద 109 లైసెన్స్ డ్ సర్వేయర్లకు సోమవారం నుంచి 50 రోజుల పాటు అనుభవజ్ఞులైన వారిచే సర్వే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు హక్కులపై తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వాస్తవానికి జిల్లాలో చాలా సర్వే సమస్యలు ఉన్నాయని, ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధిక సంఖ్యలో భూ సర్వేలకు సంబంధించిన వినతులే ఉంటున్నాయని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో కేవలం 5 మంది సర్వేయర్లు మాత్రమే ఉన్నారని, ప్రతీ మండలానికి వారు వెళ్ళడం చాలా కష్టంగా మారిందన్నారు. ఈ భూ సర్వే సమస్యల పరిష్కారానికి కర్ణాటక రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాన్ని మనం కూడా అమలు చేస్తున్నామని ఆమె తెలిపారు. నిత్య జీవితంలో ఎన్ని మార్పులు, సాంకేతిక మార్పులు, కంప్యూటర్స్, ఇతర సాఫ్ట్ వేర్ టెక్నాలజీలు రోజు రోజుకు కోత్తగా వస్తున్నాయని, టెక్నాలజీ పెరుగుతున్నదని, ఎన్ని మార్పులు జరిగినా కూడా ఈ భూముల విషయంలో మాత్రం సహజంగానే అలాగే ఉన్నామని, అందుకే ఈ భూములను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎలాంటి గెట్టు తగాదాలు లేకుండా ఉండేందుకుగాను, హద్దులను కాపాడేందుకుగాను, సర్వేయర్‌ల కొరత తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం "భూ భారత" చట్టం ప్రారంభించిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూములు, లావాదేవిలు, జరిగినప్పుడు సర్వే చేసీ హద్దులను నక్షాల్లో పొందుపరిచిన తర్వాత రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, దీనివల్ల తగాదాలకు చోటు ఉండదని కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువతి యువకులు శ్రద్ధగా ఈ ట్రైనింగ్ పూర్తి చేసీ రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని కలెక్టర్ కోరారు. శిక్షణలో థియరీ, ప్రాక్టికల్ శిక్షణను సర్వేయర్లు ఇస్తారని, శిక్షణలో పాల్గొన్న యువతి యువకులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాకు చెందిన మొదటి బ్యాచ్ 109 మందికి ట్రైనింగ్ ఇచ్చి, ఎగ్జామ్ పెట్టి పాస్ అయిన వారికి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం శిక్షణ మెటీరియల్‌ను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి గిరిధర్, డీఐలు థాను, తయాబ్ సుల్తానా, సర్వేయర్లు రంగయ్య, జయశంకర్, కృష్ణయ్య, రవి, రాజన్న, అరుణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్లను ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి , ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యేలు

దేశానికే రోల్ మోడల్...

తెలంగాణ

- దెయ్యాలకు నాయకత్వం వహించిన కేసీఆర్ దేవుడు ఎలా అవుతాడు ?
- దెయ్యాలను రాష్ట్ర పొలిమేరల నుంచి తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైంది...
- వందమంది కేసీఆర్‌లు అడ్డం వచ్చినా తెలంగాణ ప్రగతి ఆగదు
- పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం
- పాలమూరు అభివృద్ధి మా ప్రాధాన్యత
- సంపద సృష్టిస్తాం... పేదలకు పంచుతాం....
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

నియోజకవర్గానికి తీసుకొచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లు, సభలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

అచ్చంపేట, మే 26 ప్రభాతవార్త: దెయ్యాలకు నాయకత్వం వహించిన కేసీఆర్ దేవుడు ఎలా అవుతాడు? దెయ్యాలను రాష్ట్ర పొలిమేరల నుంచి తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గంలో బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామంలో వివిధ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాలను ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, దేవర కద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి,నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, లతో కలిసి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క శంకుస్థాపన కార్యక్రమంలో ప్రారంభోత్సవం చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క ప్రసంగించారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని ఆయన కూతురు కవిత ఇప్పుడు చెబుతుంది.. కానీ ఎన్నికల ముందే రాష్ట్ర ప్రజలు ఈ దెయ్యాలను వదిలించుకొని రాష్ట్ర ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. మరో రెండు దశాబ్దాల పాటు ఈ రాష్ట్ర అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలను ప్రజా ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు వరుస సంక్షేమ పథకాలు, ఉద్యోగ, స్వయం ఉపాధి కార్యక్రమాలతో బాగుఎదుతున్నారని, తన దగ్గరకు ఎవరూ రావడం లేదని కెసిఆర్ దుఃఖపడుతున్నారని, వారు రాష్ట్రాన్ని లూటీ చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం తెచ్చిన ప్రతి పథకం దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని, వందమంది కేసీఆర్‌లు అడ్డం వచ్చినా తెలంగాణ రాష్ట్ర ప్రగతి ఆగదన్నారు. ఈ వేసవిలో రికార్డు స్థాయిలో 17,162 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ వచ్చినప్పటికీ ఒక్క నిమిషం అంతరాయం లేకుండా కరెంటు సరఫరా చేస్తున్నామన్నారు. ఈ విద్యుత్ ఉప కేంద్రాలకు రూ.43కోట్లు,అంచనా వ్యయంతో 5విద్యుత్ ఉపకేంద్రాలు నిర్మించామన్నారు. ఈ సబ్‌స్టేషన్‌లద్వారా అచ్చంపేట నియోజకవర్గం పదర,బల్మూరు,లింగాల,వంగూరు,ఉప్పునుంతల మండలాల్లోని ఆయా గ్రామాల పరిధిలోని గృహ,వ్యవసాయ భూములకు కరెంట్‌కష్టాలు తీరనున్నాయని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలిపారు. ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ కరెంట్ ఉత్పత్తిపై, ప్రత్యేక దృష్టిసారించినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు.రీజనల్ రింగ్‌రోడ్డు,మూసీ పునర్ జీవనం, ప్రతి జిల్లాలో ఉత్పత్తి రంగాన్ని పెంచాలన్న ప్రణాళికలతో కరెంటు డిమాండ్ రాబోయే రోజుల్లో ఇంకా పెరగనుందన్నారు.మరో 50సంవత్సరాలకు కరెంటుడిమాండ్ ప్రణాళికలను తయారుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

2029-30నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తాం..

తెలంగాణ రాష్ట్రం ప్రపంచానికి ఆదర్శంగా దేశంలో ఒక మోడల్‌గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నడూ లేని విధంగా ఇల్లు లేని పేద ప్రజల ఇంటి కలను సాకారం చేయాలని ఉద్దేశంతోనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నామని అన్నారు. గిరిజన బిడ్డలకు 12, 600 కోట్లతో పథకాన్ని ప్రారంభించడం ఓ గొప్ప సాహసంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అభివర్ణించారు. గిరిజనులు తలెత్తుకొని బతికేలా ఈ పథకం చేయూతనిస్తుందన్నారు. ధనికులకు మాత్రమే అందుబాటులో ఉండే అవకాడో వంటి పంటలను గిరిజనులకు అందుబాటులోకి తీసుకొచ్చామని,ఈపంట రెండుసంవత్సరాల్లో ఫలితాలు ఇస్తుందని,ఆలోపు గిరిజనులకు ఆదాయం వచ్చేలా అంతర పంటలు సాగుకు ఉచితంగా ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు పంపిణీచేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కులగణను విజయవంతంగా ఎలా పూర్తి చేశారని -మిగతా2లో..

బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ

లైసెన్స్ సర్వేయర్‌ల శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

భూ భారతి చట్టం అమలుకు ఎంపిక చేసిన లైసెన్స్ సర్వేయర్‌ల మొదటి విడత శిక్షణ కార్యక్రమం

మహబూబ్‌గర్ బ్యూరో, మే 26 ప్రభాతవార్త: లైసెన్స్ సర్వేయర్‌లకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి నుండి అమలులోకి వచ్చినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో లైసెన్స్ సర్వేయర్‌లకు సర్వే సెటిల్ మెంట్, భూ రికార్డుల శాఖ ద్వారా నిర్వహిస్తున్న మొదటి బ్యాచ్ శిక్షణా కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కారం కొరకు నిపుణులచే వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి భూ భారతి చట్టం రూపొందించి కేవలం మూడు నెలల్లోనే చట్టం నియమ నిబంధనలు తయారుచేసి ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి రోజున అమలులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టం అమలుకు గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రంలో 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్‌లను నియమించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నోటిఫికేషన్ జారీ చేసి లైసెన్స్ సర్వేయర్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో మొదటి బ్యాచ్ కింద 132 మంది లైసెన్స్ సర్వేయర్‌లకు సోమవారం నుండి 50 రోజుల శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో థియరీ, ప్రాక్టికల్ శిక్షణ రిటైర్డ్ సర్వేయర్‌లు ఇస్తారని తెలిపారు. శిక్షణలో తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. శిక్షణా మెటీరియల్ కూడా అంద చేయనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం పరీక్ష ఉంటుందని, పరీక్షలో ఉత్తీర్ణులైన వారినే లైసెన్స్ సర్వేయర్‌లుగా నియమించనున్నట్లు తెలిపారు. భూ సమస్యలు సర్వే తో ముడిపడి ఉంటాయని, లైసెన్స్ సర్వేయర్‌ల కీలక పాత్ర వహిస్తారని అన్నారు భూ భారతి చట్టం ప్రకారం భూమి కొనుగోలు చేసేప్పుడు భూ సర్వే తప్పని సరి అన్నారు. ప్రభుత్వ సర్వేయర్‌లు మండలానికి ఒక్కరే ఉన్నారని, భూసర్వేకు చాలా సమయం పడుతుందని అన్నారు. గ్రామాల్లో భూ సమస్యలు, వివాదాలు పరిష్కారం కు భూ సర్వే చేయవలసి ఉంటుందని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ లు చేసిన భూ సర్వే ను ప్రభుత్వ సర్వేయర్ లు పరిశీలన చేసి మ్యాప్ రూపొందిస్తారని అన్నారు. లైసెన్స్ సర్వేయర్‌లుగా నియామకం అయిన వారు భూ సర్వే ఖచ్చితంగా నిర్వహించి భూ వివాదాలకు తావు లేకుండా విధులు నిబద్ధతతో నిర్వహించాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్‌గా శిక్షణ తర్వాత పరీక్ష నిర్వహించి పాస్ అయిన వారిని లైసెన్స్ ఇచ్చి సర్వేయర్ గా నియమించడం జరుగుతుందని అన్నారు. లైసెన్స్ సర్వేయర్‌లు భూ భారతి చట్టం నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. రానున్న రోజుల్లో లైసెన్స్ సర్వేయర్‌లు పాత్ర చాలా ముఖ్య పాత్ర పోషిస్తారని అన్నారు. రిటైర్డ్ ఇన్స్పెక్టర్ పర్వతాలు, రిటైర్డ్ సర్వేయర్‌లు కొండన్న, బషీర్,నాగభూషణం, శిక్షణ నివ్వ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెటీరియల్ కిట్‌ను అభ్యర్థులకు కలెక్టర్ అంద చేశారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

నకిలీ పత్తి విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 26 ప్రభాతవార్త: ప్రభుత్వ అనుమతి లేని బిటి-3 నకిలీ పత్తి విత్తనాల నియంత్రణకు పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ టీంలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. జిల్లా సమీకృత సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన నకిలీ పత్తి విత్తనాల నియంత్రణపై అధికారులు, పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ పోర్స్ బృందాలు సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జూన్ నెల కంటే ముందుగానే వర్షాలు పడుతున్నందున వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యాయన్నారు. జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పత్తి సాగు చేస్తున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా 2 లక్షల 86 వేల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తారని, వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు చెప్పారు. నాగర్‌కర్నూలు జిల్లాకు 2,865 క్వింటాళ్ల పత్తి విత్తనాలు అవసరం కాగా ఇప్పటికే 573 క్వింటాళ్ల పత్తి విత్తనాలను సరాఫరా చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతిలేని బిటి3 నకిలీ పత్తి విత్తనాల వంటివి అమ్మడం, విత్తడం, ఎమ్మార్పీ కంటే అదిక ధరలకు అమ్మడం చట్టరీత్యా నేరమన్నారు. అటువంటి వారిపై 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, పీడీ యాక్ట్ నమోదుతో పాటు క్రిమినల్ కేసులు నమాదు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిటి -3 నకిలీ పత్తి విత్తనాలు విత్తడం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా వాతావరణం కలుషితమవుతుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల వల్ల వచ్చే పత్తితో తయారు చేసిన దుస్తువులు ధరిస్తే చర్మ క్యాన్సర్ వస్తుందని తెలిపారు. మంగళవారం 24 టాస్క్ పోర్స్ బృందాలు జిల్లాలోని 733 డీలర్ ఓటిలెట్‌లను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కాలం చెల్లిన విత్తనాలు విక్రయించిన, నిల్వ ఉంచిన, అనుమతి లేని నకిలీ విత్తనాలు విక్రయించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అనుమతి గల బిటి-2 పత్తి విత్తనాలను మాత్రమే లైసెన్సుడు ఓట్ లెట్ డీలర్ల నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. చెక్‌పోస్టులలో కూడా గట్టి నిఘా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు వేరుసెనగ సాగు చేసే విధంగా

ప్రణాళికలు చేయాలి..!!

వంటనూనెల పంట సాగుకు మరింత ప్రోత్సాహకం..!

వనపర్తి క్రైమ్, మే 26 ప్రభాతవార్త : వనపర్తి జిల్లాలో వంటనూనెల పంట సాగును మరింత ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ 2024,25 నుండి 2030, 2031 సమన్వయ సమాసం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ వివరిస్తూ తినదగిన నూనెలపై జాతీయ మిషన్ ద్వారా వేరు సెనగ (పల్లి) సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎకరాకు రూ.8వేల నుండి రూ.12వేలవరకు సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుందని, దీనిని జిల్లాలోని అత్యధిక రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం జిల్లాలో ఎఫ్‌పిఒ (రైతు ఉత్పత్తి సంస్థల) సహకారంతో వ్యాల్యూ చైన్ క్లస్టర్, బ్లాక్ లెవెల్ డెమోనిస్ట్రేషన్‌లను ఏర్పాటు చేసి లక్ష్యం మేరకు రైతులు వేరు సెనగ సాగు చేసే విధంగా ప్రణాళికలు చేయాలని వ్యవసాయ అధికారులను సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు కొత్తగా విశిష్ట 1964 రకం వేరుసెనగ విత్తనాలను అందుబాటులోకి తెచ్చిందని, ఇది రైతులకు అధిక దిగుబడితో పాటు, లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు విశిష్ట విత్తనాలను సాగు చేసిన రైతుల పంట పొలాలకు రైతులను తీసుకెళ్లి చూపించాలని వ్యవసాయ అధికారులను సూచించారు. రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించి వేరుశనగ పంట సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో పెబ్బేర్, పెద్దమందడి, పానగల్ రైతు ఉత్పత్తి కమిటీలను ఎంపిక చేసి ఈ ప్రాంతంలో అత్యధికంగా రైతులను వేరు సెనగ పంట సాగు చేసే విధంగా ప్రణాళికలు వేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఏడిఏ చంద్రశేఖర్, మున్నా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి, ఎల్‌డిఎం రైతు ఉత్పత్తి సంస్థల ప్రతినిధులు (ఎఫ్‌పిఒ), మండల వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రతి ఎకరాకు సాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

గద్వాల, మే 26,ప్రభాతవార్త: ప్రతి ఎకరాకు సాగు నీటిని అందించి రైతులకు మేలు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యం అని గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు.గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోనీ గుడ్డెందొడ్డి గ్రామ సమీపంలో నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం పేస్1 పంపూహౌస్ నుండి ..గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోమవారం పంప్ హౌస్ ను స్విచ్ ఆన్ చేసి సాగు నీటిని విడుదల చేశారు .అనంతరం గంగమ్మ పూజ చేసి నీటిని ప్రారంభించారు. రిజర్వాయర్ నీటిని విడుదల చేసి కాలువల ద్వారా చెరువులు, కుంటలకు నీరు నింపి రైతులకు వ్యవసాయానికి ఉపయోగించడానికి సాగునీటిని విడుదల చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూఈ సంవత్సరం ముందస్తుగా వర్షాలు రావడంతో కృష్ణా నదిలో నీళ్ల సామర్థం పెరగడంతో గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేశామన్నారు.ఈ సంవత్సరం రైతులకు రెండు పంటలకు నీళ్లను అందించడం జరుగుతుందన్నారు. అధికారుల సహకారంతో రైతులు రెండు పంటలు కూడా పండించుకోవడం జరిగినదన్నారు. రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 80 వరి ధాన్యములు ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు.ఇంకా మిగిలిన వరి ధాన్యంలో 20 వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ర్యాలంపాడు రిజర్వాయర్లు నాలుగు టీఎంసీల సామర్థం గల రిజర్వాయర్లు ప్రస్తుతం రెండు టీఎంసీల నీళ్ల నిలువ ఉండడం జరుగుతుందన్నారు. రెండు టీఎంసీలలో కొంత ఇబ్బందిగా ఉన్నదని,వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే రిజర్వాయర్ పనులను పూర్తి చేసి, వచ్చే సంవత్సరానికి ర్యాలంపాడు రిజర్వాయర్లు నాలుగు టిఎంసిల నీళ్లు నిలువ ఉంచి రైతులకు రెండు పంటలకు నీరు ఇస్తామన్నారు.చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులు సమన్వయంతో నీటిని వినియోగించుకోవాలని, వృధా చేయకూడదని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్,జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, డి.ఆర్ విజయ్, విజయ్ రెడ్డి, మహబూబ్, నవీన్ రెడ్డి,డి.వై రామన్న, రాఘవేంద్ర రెడ్డి, హనుమంతు రెడ్డి, శ్రీరాములు, రంగస్వామి, గోవిందు, అంజి సాగర్,రవి సాగర్, నీటిపారుదల శాఖ ఎస్ ఈ రహీముద్దీన్ , అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుడ్డేమ్మొడ్డి రిజర్వయర్ నుండి స్విచ్ ఆన్ చేసి

కాలువకు నీటిని వదులుతున్న ఎమ్మెల్యే

తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం (టిపియుఎస్)

జిల్లా అధ్యక్షురాలిగా గుమ్మడి మంజు

నియామక పత్రం అందుకుంటున్న మంజుల

మహబూబ్‌నగర్,మే 26 ప్రభాతవార్త: తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం (టిపియుఎస్) మహబూబ్ నగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా గుమ్మడి మంజుల నియామకమయ్యారు. ఈ మేరకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం రాములు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.టంకరి శివప్రసాద్ యాదవ్,రాష్ట్ర కోశాధికారి నాగార్జున చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భం గా గంధం రాములు మాట్లాడుతూ సంస్థ లక్ష్యాలను సాధించడంలో జట్టుకృషి, అంకితభావం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. జిల్లా అధ్యక్షురాలిగా గుమ్మడి మంజుల నియామకం టిపియుఎస్‌కు సానుకూలంగా ఉంటుందని భావిస్తున్నట్టు తెలిపారు. దేశం అంతటా ప్రైవేట్ ఉద్యోగులకు మద్దతు ఇవ్వడంలో, నిబద్ధతను బలోపేతం చేస్తుందని ఆయన తెలిపారు. తనకు జిల్లా అధ్యక్ష బాధ్యతను అప్పగించినందుకు టిపియుఎస్ నాయకత్వానికి గుమ్మడి మంజుల కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లప్పుడు తన పదవి పట్ల నిమగ్నమై నిరంతరం కృషి చేస్తానని, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం సహాయ సహకారాలు ఎప్పుడు వుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.అరిఫుద్దిన్, ప్రవీణ్, కృష్ణ గౌడ్, మహేష్ గౌడ్, బాబూ జగ్జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

ఉప్పునుంతల, మే 26 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అచ్చంపేట నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావడంతో సోమవారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ భవనం (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఉప్పునుంతల మండలంలో నెలకొన్న సమస్యలపై ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఘన స్వాగతం పలికిన వారిలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సీఎం రెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలే పిల్లల భవితకు పునాది

మల్దకల్ మే 26, ప్రభాతవార్త : మల్దకల్ బడిబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు మండల విద్యాధికారి జి సురేష్ ఆధ్వర్యంలో నేడు అంగన్వాడీ టీచర్లు మరియు మదర్స్ కమిటీ లకు సమావేశం నిర్వహించడమైనది.ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల భవితకు పునాది వేస్తాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకుంటారని, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీలలో చదివే 5+ వయస్సు గల ప్రతి విద్యార్థిని సమీపంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల యందు చేర్పించి వివరాలను సమర్పించాలని సూచించారు.అలాగే ప్రాథమిక పాఠశాలల్లో 5వ తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థిని సమీపంలో గల ఉన్నత పాఠశాలల యందు చేర్పించి వివరాలను సమర్పించాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను కోరడమైనది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ దిదిశివీ తీ.హేమలత, సూపర్వైజర్ నాగరాణి, ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్,బజారన్న,మునెప్ప,లక్షీ మ్మ, అంగన్వాడీ టీచర్లు,సి.ఆర్.పి.లు పరమన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ సంతోష్ అదేశాలు

దరఖాస్తులు పరిశీలన చేస్తున్న కలెక్టర్

గద్వాల మే 26,ప్రభాతవార్త:ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు. సోమవా రం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావులతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ,ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 48 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధిపై సమీక్ష సమావేశం

నవాబుపేట, మే 26 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎన్ఆర్‌జిఎస్ పలు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో విత్తనాలు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యదర్శులు ఎప్పటికప్పుడు రికార్డులను అప్డేట్ చేయాలని, టాక్స్ కలెక్షన్స్, తదితర అంశాలపై సమీక్ష చేసి అధికారులకు సలహాలు సూచనలు చేశారు. గ్రామలలో నిర్వహిస్తున్న పనులు వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. పిఎస్ఎస్, టిఏలు, ఎఫ్ఏలతో ఇందిరమ్మ ఇండ్లు, ఎంపీడబ్ల్యూల పారిశుధ్య మండలాల ట్యాగింగ్, గ్రామ పారిశుధ్య పటాలు, సిఎస్ఆర్ నిధుల సమీకరణ, ప్రపంచ వైరస్ నివారణ దినోత్సవం కార్యకలాపాలు, నర్సరీలలో మొక్కలను జల్లెడ పట్టడం మరియు గ్రేడింగ్ చేయడం, సగటు వేతన రేటు మెరుగుదల, మహిళా ఉపాధి భరోసా, పోల్స్ అంచనా (సంస్థాగత డ్రైనేజ్ ముగింపు పాయింట్లు), ఎంపిక చేసిన లబ్ధిదారుల ద్వారా పనిచేయని బ్యాంకు ఖాతాలను ఆర్‌వైవి తెరవడం, కొత్త లక్ష్యం ప్రకారం నర్సరీల పెంపకం, వ్యర్థాల సేకరణ రిజిస్టర్లు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ యొక్క 7 రిజిస్టర్ల నిర్వహణ, వేడి తరంగాల నుండి ఎలా ఆదా చేయాలనే దానిపై జాగ్రత్తలు, ఇందిరమ్మ ఇండ్ల వేగవంతం పనులను పర్యవేక్షించాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్వరంతోపాటు ఎంపీఓ, ఏపీవో, ఈసీ తదితర మండల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు

అకాల వర్షానికి ధాన్యం తడుస్తున్నాయని ఆందోళన

రోడ్డుపై బైఠాయించిన రైతులు

శ్రీరంగాపూర్, మే 26 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండల్ షేర్‌పల్లి రోడ్డుపైన రైతులు వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని ఆందోళన చేపట్టారు. ఎంతో కష్టపడి పంట పండిస్తే కొనే దిక్కు లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి మూలకెత్తుతుందని అదేవిధంగా క్వింటాకు మూడు కిలోల పైన తరుగు తీస్తున్నారని రైతులు తెలియజేయడం జరిగింది. సకాలంలో లారీలను అందుబాటులో ఉంచి పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని ఆందోళన చేపట్టారు. శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ తహసిల్దార్‌కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి వెంటనే లారీలను పంపించి, తరుగు తీయకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

గండిడ్ తహసీల్దార్‌గా మల్లికార్జునరావు

గండిడ్ మే 26 ప్రభాతవార్త : గండీడ్ మండల తాసిల్దార్‌గా మల్లికార్జునరావు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో గండీడ్ మండల తాసిల్దారుగా పనిచేసిన జి. నాగలక్షి మ్మ ఇటీవల నారాయణపేట జిల్లాకు బదిలీపై వెళ్లారు. కాగా నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న మల్లికార్జునరావు గండిడ్ మండలానికి తాసిల్దారుగా బదిలీపై వచ్చారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దేవరకద్ర, మే 26 ప్రభాతవార్త : దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992,93 బ్యాచ్ పదవ తరగతి పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మ సమ్మేళనం ఘనంగా జరుపుకునేందుకు మంగళవారం 10 గం.లకు కేకే ఫామ్ హౌస్ అప్పన్నపల్లి దగ్గర జరుగుతుందని నిర్వాహకులు పి.గణేష్, సామి, మహేష్, శ్రీకర్, సురేందర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలను వదిలి 32 సంవత్సరాలు అయింది. కాబట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడానికి ప్రతి ఒక్కరు వచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.

లైసెన్స్ సర్వేయెర్లతో భూ వివాదాలు పరిష్కారం: కలెక్టర్

శిబిరంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

శిక్షణ శిబిరంలో పాల్గొన్న అభ్యర్థులు

గద్వాల, మే 26,ప్రభాతవార్త: లైసెన్స్ సర్వేయర్లతో భూవివాదాలు పరిష్కారమవడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి భూమి హక్కుల రికార్డు చట్టం,2025ను అమలులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.భూమి యజమానులైన రైతులకు మెరుగైన సేవలను అందించే ప్రణాళికల్లో భాగంగా లైసెన్స్ పొందిన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.భూ భారతి చట్టం ప్రకారం భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ తదితర వాటిలో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని,దీని కోసం లైసెన్స్ సర్వేయర్లను ఎంపిక చేసి వారికి ప్రభుత్వం శిక్షణ అందిస్తుందని తెలిపారు. జిల్లాలోని లైసెన్స్డ్ సర్వేయర్లకు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ద్వారా మే 26 నుండి 50 రోజుల పాటు 281 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ శిక్షణలో థియరీతో పాటు ఫీల్డ్ ట్రైనింగ్ కూడా ఉంటుందని, ఫీల్డ్‌లో మంచి పనితీరు చూపాలంటే థియరీ పాఠాలను పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. శిక్షణలో సెలవులు ఉండవు కాబట్టి ప్రతి రోజు హాజరై పూర్తిగా నేర్చుకోవా లని అన్నారు.శిక్షణ ముగిసిన తర్వాత పరీక్ష ఉంటుందని,అందులో ఉత్తీర్ణులైన వారికి లైసెన్స్‌డ్ సర్వేయర్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని లైసెన్స్‌డ్ సర్వేయర్లు కావాలని సూచించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు భూవివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ అండ్ రికార్డ్స్ ఏడీ రామ్‌చందర్,అభ్యర్థులు,తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధా ఆధారంగా విద్యా బోధన : హెచ్ఎం శ్రీనివాసులు

పిటిఎం సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు

ఉప్పునుంతల, మే 26 ప్రభాతవార్త : ఇకనుంచి ప్రభుత్వ పాఠశాలలలో కృత్రిమ మేధా (ఎఐ) ఆధారంగా విద్యా బోధన జరుగుతుందని పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. దుకాణ సముదాయ ప్రాంగణం ముందు మహిళా సంఘాల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందస్తు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జరిగిన పిటిఎం సమావేశంలో పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో కృత్రిమ మేధా ఆధారంగా విద్యాబోధన నిర్వహించడం జరుగుతుందని, ఇంగ్లీష్ మీడియంలో బట్టి విధానంలో కాకుండా విద్యా బోధనోపకరణలతో కృత్యాధార పద్ధతిలో అర్థవంతమైన బోధన చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులు, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు వంటి వినూత్న పద్ధతుల్లో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటలతో చదువును అందిస్తున్నామని అన్నారు. గడచిన విద్యా సంవత్సరంలో తమ పాఠశాల నుంచి 8 మందికి గురుకుల పాఠశాలలో సీట్లు సాధించినట్లు వారు వివరించారు. గత ఏడు సంవత్సరాలలో మొత్తం 49 మంది విద్యార్థులు ప్రాథమిక బాలుర పాఠశాల నుంచి గురుకుల పాఠశాలలకు ఎంపికయ్యారని వివరించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులు, నోటు పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో వివరించారు. పాఠశాలలో తరగతి గదుల్లో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు ఎంతో కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని, మన గ్రామంలో ఉన్న ప్రతి విద్యార్థి మన పాఠశాలలో చేర్పించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళా సంఘాల ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఆలూరి అరుణ, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటేశ్, చందన, సంగిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అధునాతన పద్ధతిలో సమీకృత మార్కెట్..

80 మంది కూరగాయల అమ్ముకోవడానికి 6 ప్లాట్ ఫారంలు ఏర్పాటు..!

సమీకృత మార్కెట్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశిస్తున్న కలెక్టర్

వనపర్తి క్రైమ్, మే 26 ప్రభాతవార్త : వనపర్తి పట్టణంలో అధునాతన పద్ధతుల్లో నూతనంగా నిర్మించిన సమీకృత మార్కెట్‌ను ఉపయోగంలో తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్‌లో మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, మున్సిపల్ కమిషనర్‌తో సమావేశం ఏర్పాటు చేశారు.పట్టణంలో అన్ని సదుపాయాలతో అధునాతనంగా సమీకృత మార్కెట్ నిర్మించడం జరిగింది. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో 32 కమర్షియల్ షాపులు, ఒక బ్యాంక్, ఒక సూపర్ మార్కెట్ పెట్టుకోడానికి అవకాశం కలదు. మొదటి అంతస్తులో 49 కమర్షియల్ షాపులు,ఒక బ్యాంకెట్ హాల్ పెట్టుకోడానికి నిర్మాణం జరిగింది. వీటితో పాటు విద్యుత్, తాగు నీరు, మరుగుదొడ్లు వంటి అన్ని సదుపాయాలతో దాదాపు 80 మంది కూరగాయల వ్యాపారులు కురుగాయలు అమ్ముకోవడానికి 6 ప్లాట్ ఫారంలు ఏర్పాటు చేయడం జరిగింది. చికెన్, మటన్ అమ్ముకునే వారికి 13 షాపులు ఏర్పాటు చేయడం జరిగింది. వీటన్నింటికి టెండర్ ద్వారా షాపులు, బ్యాంక్, సూపర్ మార్కెట్ తదితర వ్యాపారస్తులకు కేటాయించి సమీకృత మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని మార్కెటింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులకు ప్లాట్ ఫారంలు ఉచితంగా ఇవ్వడంతో పాటు విద్యుత్, తాగు నీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని అందువల్ల ఇప్పుడు బయట రోడ్డు పై అమ్ముకుంటున్న కూరగాయల రైతులు సమీకృత మార్కెట్‌లో కూర్చుని అమ్ముకునే విధంగా తరలించాలని ఆదేశించారు. వ్యాపారస్తులు కమర్షియల్ షాపులు, బ్యాంకెట్ హాల్, సూపర్ మార్కెట్ పెట్టుకునే విధంగా ప్రకటన ద్వారా ప్రచారం కల్పించాలని మార్కెటింగ్ అధికారిని సూచించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, డిప్యూటీ ఎల్డియం సాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

గద్వాల, మే 26,ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లాలో మంగళవారం 27వ తేదీన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిటీ సభ్యులతో కలిసి పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11:00 గంటలకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితుల సమస్యల పరిష్కారంతో పాటు భూ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు తీరుపై చర్చించేందుకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరై తమ సమస్యల పట్ల కమిషన్ కు వినతి పత్రాలను సమర్పించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన తహసీల్దార్‌కు సన్మానం

పెబ్బేరు, మే 26 ప్రభాతవార్త : పెబ్బేరుకు కొత్తగా వచ్చిన తహసిల్దార్ మురళీధర్ గౌడ్‌ను పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, యాపర్ల రామ్ రెడ్డి,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,యుగంధర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, రణధీర్ రెడ్డి, రాములు యాదవ్, చెలిమిళ్ల రాములు, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, మహేశ్వర్ రెడ్డి, తాటికొండ కృష్ణ, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్‌లో నగదు చోరీ

బాలానగర్, మే 26 ప్రభాతవార్త : బాలానగర్ పోస్ట్ ఆఫీస్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి ఆదివారం రాత్రి నగదు చోరీ ఘటన చోటుచేసుకుంది. ఎస్సై లెనిన్ వివరాల ప్రకారం ఈనెల 24వ తేదీన పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు తాళం వేసి ఇంటికి వెళ్లారు. రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పోస్ట్ ఆఫీస్ వెనుక భాగంలో తాళం విరగొట్టి లోపలికి ప్రవేశించారు. కార్యాలయంలో పలు డాక్యుమెంట్‌లు చిందర వందరగా పడేసి లాకర్లలో ఉన్న సుమారు రూ.30,740 వేల నగదును దోచుకెళ్ళారు. సోమవారం స్వీపర్ కార్యాలయం శుభ్రం చేయడానికి ముందు తలుపులు తెరవగా, వెనకాల తలుపులు తెరిచి ఉండి విరిగిపోయిన తాళం చూసి పోస్ట్ ఆఫీస్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు ఎస్సైకి సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

రేపటి నుండి కూచూరులో బొడ్రాయి ప్రతిష్ఠాపన పండగ

బొడ్రాయి సీతారామాంజనేయులకు ప్రత్యేక పూజలు

నవాబుపేట, 26 మే ప్రభాతవార్త : రేపటినుండి కూచూరులో బొడ్రాయి ప్రతిష్ఠాపన మరియు అభయాంజనేయ స్వామి సీతారాముల నాగదేవతల ప్రతిమల ప్రతిష్ఠాపన కార్యక్రమం కన్నుల పండువగా జరగనుందని గ్రామ అభయ ఆంజనేయస్వామి ఆలయ పండగ నిర్వాహకులు గ్రామ ప్రజాప్రతినిధులు పెద్దలు ఈ సందర్భంగా తెలియజేశారు. ఆలయం వద్ద బుధవారం నుండి అర్చకుల వేద మంత్రోచ్చరణల మధ్య బొడ్రాయి ప్రతిష్ఠాపన అట్టహాసంగా జరుగుతుంది. అంతకుముందు యాగశాల వద్ద పూర్ణాహుతి, అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో బొడ్రాయిలను ఊరేగింపుగా తరలిస్తారు. ఈ సందర్భంగా మీద పండితులు ప్రసంగం చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి వివిధ ప్రాంతాల నుంచి ఆడ పడుచులు బొడ్రాయి ప్రతిష్ఠాపనలో అంతకుముందు ఆంజనేయస్వామి ఆలయంలో బొడ్రాయిలకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఊరేగింపుగా ఆయా ఆలయాల వద్దకు తీసుకెళ్లి ప్రతిష్టాపన హోమ కార్యక్రమాలు జరుగుతాయి. 28 బుధవారం గణపతి పూజ గోవు పూజ హోమాలు, 29 గురువారం విగ్రహ మూలమంత్ర హోమాలు యజ్ఞాలు, 30 శుక్రవారం విగ్రహాల ప్రతిష్టాపన, బలి ప్రధానం, తీర్థ ప్రసాద కార్యక్రమాలు. 6 నుండి 8 తారీఖు వరకు పోతురాజు నాభి శిలా నాగదేవతల విగ్రహాల ప్రతిష్ట, శుక్రవారం నుండి ఆదివారం వరకు, కోట మైసమ్మ బొడ్రాయి, పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని గ్రామస్తులు ఈ సందర్భంగా తెలియజేశారు.ఆడపడుచులకు వడి బియ్యం కార్యక్రమాలు నిర్వహించుకునే వారికి 30 తారీఖు నిర్ణయించారు.

దేశానికే రోల్ మోడల్.. తెలంగాణ

మొదటి పేజీ తరువాయి భాగం..

దేశంలోని అన్నిరాష్ట్రాలు తెలంగాణను అడుగుతున్నాయన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలు పాలించిన ఉద్యోగులకు పదివేల కోట్ల బకాయిలు పెడితే... మేము రాగానే అందులో ఎనిమిది వేల కోట్ల ఉద్యోగుల బకాయిలు క్లియర్ చేశామన్నారు. ఇంకా కొన్ని మిగి లిపోతే ప్రజా సంక్షేమ పథకాలు ఉన్నాయి కాబట్టి దశలవారీగా పూర్తి చేస్తామని ఉద్యోగులను ఒప్పించాం. అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే లక్ష ప్రభుత్వ ఉద్యోగాల కళను సాకారం చేశామని సూచించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ బిల్లు గృహ జ్యోతి పథకంతో రాష్ట్రంలో 90 శాతం మంది కరెంటు బిల్లు చెల్లించాల్సిన పని లేకుండా పోయిందని, ఆర్థిక భారం ఉన్నప్పటికీ పేదల ఖర్చు భారం తగ్గించేందుకు రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24గంటల ఉచితకరెంటు అందజేస్తున్నామన్నారు. రైతుల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు రూ.12,500 కోట్లు చెల్లిస్తుం దని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధత అని అన్నారు.

పాలమూరు-రంగారెడ్డి

ఎత్తిపోతల పథకంపై ప్రత్యేక దృష్టి సారించాం..

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జీవో ఇచ్చిందే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. 3 నెలలు, 6 నెలలు, 2 సంవత్సరాల్లో పూర్తిచేసే ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసినట్టు అచ్చంపేట నియోజకవర్గంలో 45వేల పంపుసెట్లకు సోలార్ పవర్ ఏర్పాటుచేయడంపై విద్యుత్ శాఖ అధికారులు అధ్యాయనం చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటుపడుతుంది...

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని, పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగిన క్షణం కూడా అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని, అకుంఠిత దీక్షతో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల సంక్షేమం కోసం, వారి ఆర్థిక వనరులను మెరుగుపరిచేందుకు అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి రైతుకు ఉచిత సోలార్‌విద్యుత్ అందించి,ఆర్థికంగా ప్రయోజనం కల్పించేందుకు అత్

ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రం చేసిన విద్యాశాఖ అధికారులు

ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచిన దృశ్యం

చిన్న చింతకుంట, మే 26 ప్రభాతవార్త : మండలంలోని ఉద్యాల తాండలో శిథిలావస్థలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రైవేట్ వ్యక్తుల నివాసం ఉండడంపై ఆదివారం వార్త దినపత్రికలో సారు..మా పాఠశాలను బాగు చేయరు అనే వార్తకు మండల విద్యాధికారి స్పందించి సోమవారం ఉద్యాల తాండకు చేరుకొని ప్రభుత్వ పాఠశాలలో నివాసముంటున్న ప్రైవేట్ వ్యక్తులను అక్కడి నుంచి పంపించివేసి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచారు. తండాలోని స్థానిక ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి విద్య వాలంటరీ ఏర్పాటు చేసి విద్యా బోధన కొనసాగిస్తామని, ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వచ్చేలా తండావాసులు కృషి చేయాలని మండల విద్యాధికారి మురళికృష్ణ కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ప్రైవేట్ వ్యక్తులను పంపించి వేసి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచి ఈ విద్యా సంవత్సరం నుంచి చదువులు కొనసాగిస్తామని చెప్పడంపై తండావాసులు విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

నక్కలపల్లిలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు రాజకుమార్

ఇటిక్యాల, మే26 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు అండగా ఉంటుందని ఏఐసిసి కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సహకారంతో లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్ తెలిపారు.సోమవారం మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామం పంచాయతీలో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు ఉమ్మడి ఇటిక్యాల మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ పంపిణీ చేశారు. అందులో భాగంగా టి.సుంకన్నకు రూ.27, వేల 500లు, టి.వెంకట రాముడుకు రూ. 17 వేల చెక్కులను పంపిణీ చేశారు. రాజ్‌కుమార్ మాటాడుతూ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సహకారాలతో గ్రామ పెద్దల ఆశీస్సుల వల్ల గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకొని గ్రామంలో సమస్యలు పరిష్కరిస్తూ అలాగే గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటు కోసం పనిచేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, రామలక్ష్మారెడ్డి,నల్లన్న, చిన్నమద్దిలేటి, శ్రీరాముడు,సీతారాముడు, టైలర్ రాముడు, రంగస్వామి,రామాంజనేయులు, రాముడు, రవి, ఆఫీస్ రాముడు ఈరన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యేచే కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చిన్న చింతకుంట, మే 26 ప్రభాతవార్త: మండలంలోని వివిధ గ్రామాల కు చెందిన కళ్యాణలక్ష్మి ,షాదిముబారక్ లబ్ధిదారులకు మంగళవారం దమగ్నాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ ఎల్లన్న సోమవారం తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కళ్యాణ్‌లక్ష్మి,షాది ముబారక్‌లబ్ధిదారులు ఉదయాన్నే ధమగ్నపూర్‌కు చేరుకోవాలని ఆయన కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి క్రైమ్, మే26 ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పిడి డిఆర్డిఓ ఉమాదేవితో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, జిల్లా మంత్రి ద్వారా ఈ జిల్లాకు వచ్చే ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 55 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకుడు డాక్టర్ ఆర్నాల్డ్

● ఆయన మృతి తీరని లోటు ● నేను జడ్చర్ల ఎంబి హాస్పిటల్‌లోనే జన్మించా..

● ఆర్నాల్డ్ పార్థివదేహం వద్ద నివాళి అర్పించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

ఆర్నాల్డ్ పార్థివ దేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, మే 26, ప్రభాతవార్త: డా.ఆర్నాల్డ్ గొప్ప సమాజ సేవకుడని, ఆయన మృతి సభ్య సమాజానికి తీరని లోటు అని మాజీ మంత్రి డా.సిలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ పి.బి. ఆర్నాల్డ్ పార్థివ దేహానికి ఆయన నివాళులర్పించారు. డా. ఆర్నాల్డ్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొన్నారు. సుదీర్ఘ కాలంగా ప్రజలకు అనేక వైద్య సేవలు,ఆపరేషన్లు చేసి ప్రాణాలు నిలిపిన మహనీయుడని సమాజ సేవకుడన్నారు.తాను కూడా జడ్చర్ల ఎంబి మెడికల్ హాస్పిటల్ లోనే జన్మించానని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు ఓదార్పు అందించి ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని నింపారు. ఆయన వెంట జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మాజీ వైస్ చైర్మన్ యాదయ్య, కౌన్సిలర్లు శశికిరణ్, నాయకులు భూపతి రెడ్డి, పిట్టల మురళి, బికేఆర్, శ్రీకాంత్, సూరి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నేడు దిశ సమావేశం

మహబూబ్‌గర్, మే 26, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు, చైర్మన్ డికెఅరుణ అధ్యక్షతన మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమా వేశ హాల్‌లో ఉదయం 10 గం.లకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌లు, జిల్లా అధికారులు హాజరుకాను న్నట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో తెలిపారు.

నకిలీ విత్తనాల అమ్మితే చర్యలు తప్పవు

వ్యవసాయ, పోలీస్ అధికారుల హెచ్చరిక

చిన్న చింతకుంట, మే 26 ప్రభాతవార్త: ఎరువులు దుకాణాల యజమానులు నకిలీ విత్తనాలు అమ్మితే అట్టి దుకాణాన్ని లైసెన్స్ రద్దు చేసి కఠిన చర్యలు ఉంటాయని స్థానిక ఎస్సై రామ్‌లాల్ నాయక్ ,మహమ్మదాబాద్ ఏవో నరేందర్ హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశాల మేరకు మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఆయా ఎరువులు దుకాణాల్లోని విత్తనాల ప్యాకెట్లను, క్రిమిసంహారక మందులను పరిశీలించారు. ఎరువులు మందులకు సంబంధించిన రికార్డులను వారు పరిశీలించారు.నాణ్యమైన విత్తనాలను రైతులకు అమ్మాలని విత్తన ప్యాకెట్లు విక్రయించే సమయంలో రైతులకు రసీదులను తప్పనిసరిగా ఇవ్వాలని, రైతులు కూడా రసీదులు అడిగి తీసుకోవాలని వారు సూచిం చారు. ఎరువుల దుకాణ యజమానులు ఎరువులు, విత్తనాలకు సంబంధించిన స్టాక్‌ను రోజువారిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాల సంచులను పంట పూర్తయ్యే వరకు బస్తాలను భద్రంగా ఉంచుకోవాలని పంట నష్టపోయిన సమయంలో ఆయా కంపెనీలతో పంట నష్ట పరిహా రాన్ని కూడా పొందవచ్చని వారు సూచించారు.గ్రామాలలో రహ స్యంగా అమ్ముతున్న కుళ్ళపత్తి విత్తనాలను రైతులు కొనుగోలు చేయ రాదని దానివల్ల పంట రాకపోవడం వల్ల నష్ట పోయేది రైతులే, ప్రభుత్వ నిషేధిత పత్తి విత్తనాలను కొనుగోలు చేయ రాదని రైతులకు సూచించారు. మండలంలో ఎక్కడైనా రహస్యంగా నకిలీ విత్తనాలు అమ్మితే సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు.

విత్తన ప్యాకెట్లను పరిశీలిస్తున్న వ్యవసాయ, పోలీస్ అధికారులు

పరిశోధన ఆధారిత రీసర్చ్‌పై ఫోకస్

◆ జూన్ 11,12 రాష్ట్ర స్థాయి వర్క్ షాప్

◆ ఉప కులపతి ప్రా. జి.ఎన్. శ్రీనివాస్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్, మే 26 ప్రభాతవార్త: పాలమూరు విశ్వవిద్యాలయంలో జూన్ 11,12 తేదీలలో విశ్వవిద్యాలయ అనుబంధ విద్యా కళాశాల అధ్యాపకులకు నూతనంగామారిన సిలబస్ పై రాష్ట్రస్థాయి వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు విశ్వ విద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ శ్రీనివాస్ తెలిపారు. వర్క్‌షాప్ జాతీయ విద్యా విధానం యొక్క లక్ష్యాలకు అనుగుణంగా వర్క్ షాప్ ఉంటుందన్నారు. వర్క్ షాప్ ఉపాధ్యాయ విద్యలో పరిశోధన ఆధారిత బోధన రీసర్చ్ మెథడాలజీ పై ప్రత్యేక దృష్టి పెట్టనుందన్నారు. పాఠశాల విద్యావ్యవస్థను రూపొందించడంలో ఉపాధ్యాయ విద్య కీలకపాత్ర పోషిస్తుందని నాణ్యత ఆవిష్కరణ పద్ధతులను నొక్కి చెప్పే ప్రస్తుత విద్యా దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని అధ్యాపకులకు సామర్థ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మేరకు వర్క్ షాప్‌కు సంబంధించినటువంటి బ్రోచర్లను సోమవారంపాలమూరు విశ్వవిద్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ పి.రమేష్ బాబు, విద్యా విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా.డి.సునీత, విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదేర్ల కరుణాకర్‌రెడ్డి, హెడ్ ఆఫీస్ డిపార్ట్‌మెంట్ డా. ఆంజనేయులు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు డా. సుజాత, డా. దుర్గేషం, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్ర కిరణ్ పాల్గొన్నారు.

వర్క్ షాప్ బ్రోచరును విడుదల చేస్తున్న వీసీ శ్రీనివాస్, ప్రొఫెసర్లు

భూ నిర్వాసితుల, సాగునీటి అభివృద్ధి పనుల కోసం

25 కోట్ల రూపాయల విడుదల

సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

గద్వాల,మే26,ప్రభాతవార్త: నెట్టెంపాడు ప్రాజెక్ట్ లో మిగిలిపోయిన పనులు, భూసేకరణ,సాగునీటి అభివృద్ధి పనుల కోసం సిఎం నిధులు ఇచ్చినందుకు సిఎం రేవంత్ రెడ్డి కి, సాగునిటీ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం గుడ్డెందొడ్డి రిజర్వాయర్ మిగులు పనుల సర్వే కోసం 16లక్షల 20 వేల రూపాయల నిధుల విడుదల చేయడం శుభ పరిణామం అన్నారు. జూరాల, నెట్టంపాడు ఎత్తిపోతాల పథకంకు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో పనులు ప్రారంభం చేయగా, మిగులు పనులు గత బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కొనసాగాయని భారీ ప్రాజెక్టులైనందున సమయం తీసుకుంటున్నాయి అన్నారు.వాటిని నిర్మాణాలను ఆపితే మన రైతాంగం నష్టపోతుందని కొనసాగేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి నిర్మాణాలుచేపడుతున్నామని అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు ఎగువ ప్రాజెక్టులలో నీళ్లు లేక మార్చి, ఎప్రిల్ నెలలో నీళ్లు అందక పంటలు ఎండిపోయే పరిస్థితికి బాధాకరమన్నారు.కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రినీ, ఉప ముఖ్యమంత్రిని కలసి నీటి ఏద్దడి రాకుండా తెలంగాణ మంత్రుల ఆధ్వర్యంలో కర్ణాట రాష్ట్రానికి వెళ్లి నీళ్లు విడుదల చేయించడం జరిగిందన్నారు. 150 కిలోమీటర్లు దూరంలో ఉండే నారాయణపురం డ్యామ్ నుండి 1 టిఎంసి నీటిని విడుదల చేస్తే అక్కడి నుండి ఇక్కడికి వచ్చే వరకు (సగం) టిఎంసీ నీళ్లు రావడం బాధాను కలిగించిందన్నారు. భవిష్యత్ లో గుడ్డెందొడ్డి రిజర్వాయర్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకోకుంటే గద్వాల నియోజకవర్గం, మహబూబ్‌నగర్ జిల్లా ఎడారిగా మారే అవకాశం ఉందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. 1.5 టిఎంసిల సామర్థం కల్గిన గుడ్డందొడ్డి రిజర్వాయర్‌ను 20 టిఎంసీలు నిల్వచేసేలా ప్రపోజల్ పంపడానికి నమూనా చిత్రికరణ చేయడానికి 16 లక్షలు 20 వేల రూపాయలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సంతోష కరమన్నారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోనీ రైతులు అన్ని రకల పంటలను సాగుచేయడం గద్వాల ప్రత్యేకతన్నారు. రైతులకు తగినంత సాగునీరు అందించాలని అనుకున్నానని, దానికి అనుగుణంగానే పనులు చేస్తున్నానన్నారు. తగిన స్థాయిలో విద్యుత్ సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నామని తెలిపారు. రైతులు ఆశించిన విధంగా ముందుగానే వాతావరణం అనుకులించదన్నారు. రైతులు వ్యవసాయధికారుల సూచన మేరకు పంటలు సాగుచేసుకుని పంటలునష్టపోకుండా చూసుకోవాలన్నారు. గద్వాల ప్రాంత రైతులు దేశానికి 40 శాతం సీడ్ అందించే వారని సీడ్ పత్తి పంట పక్క రాష్ట్ర నికి తరలివెళ్లడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు జూన్ 2వ తేదిన ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. నా వ్యక్తిగత ప్రయోజనాలు ముఖ్యం కాదని, ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఏ పార్టీలో ఉన్న గద్వాలఅభివృద్ధే ధ్యేయంగా నేను ముందుకు వెళ్తున్నాని వెల్లడించారు. నన్ను గెలిపించిన ప్రజల కోసం గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నేను నిరంతరం కృషి చేస్తానని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఉరుకుందు, తిక్కన, ఖాజా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

రాజీమార్గమే రాజమార్గం : సివిల్ జడ్జి వింధ్య నాయక్

నారాయణపేట, మే 26ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను ఉద్దేశించి పోలీస్ ఆఫీసర్స్ తో సీనియర్ సివిల్ జడ్జి మరియు లీగల్ సర్వీసెస్ కార్యదర్శి వింధ్య నాయక్ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని న్యాయమూర్తి తెలిపారు. మే 10న జరగాల్సిన లోక్ అదాలత్ జూన్ 14న జరుగనుంది అన్నారు తదుపరి నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను అడిగి తెలుసుకున్నారు. వాటిని ఈ లోక్ అదాలత్‌లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు నారాయణపేట టౌన్,రూలర్, మాగనూరు, మద్దూరు, దామరగిద్ద, ఉట్కూర్, కోస్గి, ధన్వాడ, మక్తల్, కృష్ణ, నర్వ, మరికల్, ఎక్సైజ్ ఇతర స్టేషన్‌లలో ఈపెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్లో ఉన్నాయని టార్గెట్‌గా ఉన్నాయని తెలిపారు. ఎక్సైజ్ శాఖలో పెండింగ్ కేసులు ఉన్నాయా క్లియర్ చేయాలన్నారు. అన్ని కలిపి 6400 కేసులను ఇచ్చిన టార్గెట్‌ను కేసులని డిస్పోజల్ చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరగా పెండింగ్లో ఉన్న కేసులని ఈ లోక్ అదాలత్ చర్యలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని ఈ లోక్ అదాలత్‌ను కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధా విధిగా కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండాలోని అంశాలను క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, కేసులను, ఎన్ఐ ఆక్ట్ పెండింగ్‌లో ఉన్నాయా అని చర్చించారు. పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక దాతలు డిస్పోసల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. తదుపరి లీగల్ సర్వీసెస్ సంస్థ నుంచి మంత్లీ మానిటరింగ్ కమిటీ మీటింగ్ జరిపించి న్యాయమూర్తి మాట్లాడుతూ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్ కే లక్ష్మిపతి గౌడ్, ఎన్. నాగేశ్వరి పారలీగల్ వాలంటీర్స్ లీగల్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ గురించి జిల్లాలో ఉన్న ప్రతి గ్రామాల్లో లోక్ అదాలత్ యొక్క ఉచిత సేవలు, ఉచిత న్యాయం, టోల్ ఫ్రీ 15100 గురించి అవేర్నెస్ చేయాలని లీగల్ సర్వీసెస్ కార్యదర్శి విద్యా నాయక్ ఆదేశించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సురేష్ కుమార్, డిఫెన్స్ కౌన్సిల్స్ కె.లక్ష్మిపతిగౌడ్, నాగేశ్వరి, పోలీస్ అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సివిల్ జడ్జి వింధ్య నాయక్

బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

తెలంగాణ భవనంలో కండువాలు కప్పి ఆహ్వానించిన కేటీఆర్

గద్వాల టౌన్ , మే26, ప్రభాతవార్త: గద్వాల నియోజక వర్గంలో పలు మండలాల నుండి వివిధ పార్టీల నుండి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో బిఆర్‌యస్ పార్టీ లోకి భారీగా చేరారు. సోమవారం ఉదయం గద్వాల నుండి పలు వాహనాలలో ర్యాలీగా హైదారాబాద్ తెలంగాణ భవనం కు బయలుదేరారు. బిఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కండువాలు కప్పుకొని బిఆర్ యస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ యస్ పార్టీ నియోజక ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీహే శ్రీరామరక్ష అని, రాష్ట్రంలో ప్రజలు బిఆర్ యస్ పార్టీ ఆదరిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ యస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని జ్యోతిరావు పూలే,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసినియోజకవర్గం పరిధిలోని వివిధ పార్టీల నాయకులను వెంటబెట్టుకుని హైదరాబాద్ బయలుదేరారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలపై జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ, జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన బీజేపీ , కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున బిఆర్ యస్ పార్టీ లోకి చేరుతున్నారని హనుమంతు నాయుడు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు జి రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జాంపల్లి మాజీ సర్పంచ్ రామిరెడ్డిలతో పాటు,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు,ఎంపిటిసిలు,వార్డ్ మెంబర్లు,సింగిల్ విండో డైరెక్టర్లు, వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు బిఆర్ యస్ పార్టీ లో చేరినట్లు వారు తెలిపారు.

బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్

ప్రజావాణికి 36 ఫిర్యాదులు

నారాయణపేట, మే 26 ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 36 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, జడ్పి సిఈఓ శైలేష్ కుమార్‌కు అందజేశారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ జయసుధ, డీఆర్‌డీవో మొగులప్ప, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ రాష్ట్ర నాయకులు సంగాల అయ్యపు రెడ్డి జన్మదిన వేడుకలు

గద్వాల మే 26,ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర నాయకులు సంఘాల అయ్యపు రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరుపుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గద్వాల పట్టణం కొత్త హౌసింగ్ బోర్డ్లోని అయ్యపు రెడ్డి క్యాంప్ ఆఫీస్ లోపార్టీ నాయకులు, కార్యకర్తలు అయ్యపు రెడ్డి తో కేక్‌కటింగ్ చేయించారు.ఈ సందర్భంగా మిఠాయిలు తినిపించి, శాలువాలు కప్పి మర్యాదపూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు ఘనంగాతెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీరాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు అప్సర్ పాష, బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డమీది రాజశేఖర్ రెడ్డి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జలగరిఅశోక్, మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కందూరి కృష్ణ కాంత్,మహేష్ నాయుడు, పరశురాం,అనిల్ పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

వెల్దండ, మే 26 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రానికి చెందిన కుర్మిద్ద రామకృష్ణ భార్య కుర్మిద్ద మంగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు, అదేవిధంగా గ్రామానికి చెందిన తన్నీరు లక్ష్మయ్యలు వేర్వేరుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ సోమవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుల కుటుంబాలకుఅన్ని విధాలుగా అండగాఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కొయ్యల పుల్లయ్య, సిమ్ముల తిరుపతిరెడ్డి, రషీద్, మారేపల్లి శ్రీను, కొండిగారి శ్రీను, చంద్రయ్య, మహేష్, రాజు, నాగార్జున, మట్ట శివ గౌడ్, శివ, సమీర్, మట్ట భరత్‌తో పాటు పాల్గొన్నారు.

ఏకగ్రీవమైన పది గ్రామ కాంగ్రెస్ కమిటీలు

పెబ్బేరు, మే26 ప్రభాతవార్త : పెబ్బేరు మండలంలో సోమవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సూచన మేరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎన్నికల్లో పెబ్బేరు మండల పరిధిలోని తిప్పయిపల్లి చాకలి రాముడు,తోమాలపల్లి గుడిసె శ్రీనివాసులు,గుమ్మడం తాండ గోవింద్ నాయక్,యాపర్ల ముంతా భీముడు,పాతపల్లి ఎం రాముడు,గుమ్మడం జల్లి సుధాకర్,బునియాదిపురం వజగౌని కృష్ణయ్య,ఈర్లదిన్నె శ్రీనివాస్ రెడ్డి,రంగాపూర్ బోయ చిన్నోడు ,సుగూర్ బోయబాలయ్య, గ్రామాల్లో అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. మండల పరిధిలోని మిగతా గ్రామాల కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో చర్చించుకుని, ఏకగ్రీవంగా కమిటీలను ఎన్నుకుని ఆదర్శంగా నిలుస్తూ పార్టీ మనుగడకు తోడ్పడతారని అన్నారు.

గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కార్యదర్శి

పెబ్బేరు, మే 26 ప్రభాతవార్త: జిల్లాలోని గ్రంథాలయాల్లో విస్తృత సేవలకు ప్రభుత్వం కృషి చేస్తుందని వనపర్తి జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి వెంకటయ్య అన్నారు. సోమవారం పెబ్బేరు పురపాలక పరిధిలోని గ్రంథాలయాన్నిఆయన సందర్శించి రిక

ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

■ నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

నారాయణపేట, మే 26 ప్రభాతవార్త: ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మందిలో 02 ఆస్తి తగదాలకు సంబంధించిన ఫిర్యాదులు రాగా, 03 భూ తగాధలకు సంబంధించినవి, 02 ఫ్యామిలీ గొడవలు, డబ్బులకు సంబంధించినవి రావడం జరిగింది. అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి తెలిపారు. భూతగాదాలకు సంబంధించినఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ ఆఫీస్‌కి, పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

పెండింగ్ కేసులను న్యాయఅధికారుల సమన్వయంతో పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ

నారాయణపేట, మే 26 ప్రభాతవార్త: సోమవారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రానున్న జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయ అధికారుల సమన్వయంతో పెండింగ్‌లో ఉన్న కేసులను ఆన్లైన్లో ప్రొజెక్టర్ ద్వారా వివరించి ఎక్కువ మొత్తంలో పరిష్కరించాలని సూచించారు. జిల్లా పరిధిలో సైబర్ నేరాలకు సంబంధించి రకరకాల బ్యాంక్‌లలో అమౌంట్ ఫ్రిజ్ అయి ఉన్నాయి. అలాంటి కేసులను బ్యాంకు అధికారులతో మాట్లాడి బాధితులకు సంబందించిన అమౌంట్ క్లెయిమ్ అయ్యే విధంగా చూసిలోక్ అదాలత్‌లో పరిష్కరించాలని సూచించారు. అలాగే ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి, నిర్ణీత సమయంలో కేస్ ఫైల్ కోర్టుకు పంపేవిధంగా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. కోర్ట్ డ్యూటి అధికారులు చార్జ్ షీట్ దాఖలు మొదలుకొని, తీర్పు వెలువడే వరకు ఫిర్యాది, బాధితులకు అండగా ఉంటూ, నిందితులు సాక్షులను ఇబ్బందులు కలిగించకుండా చూడాలన్నారు. వీలైనన్ని ఎక్కువ కేసులో దోషులకు శిక్ష పడేలా చూడాలని, పోక్సో, అత్యాచార కేసులలో దోషులు తప్పించుకోవడానికి వీలులేదు అన్నారు. చట్టం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని, ప్రజలలో పోలీసుల పై నమ్మకం పెరుగుతుందని అన్నారు. కోర్ట్ డ్యూటి అధికారులు కోర్ట్ అధికారులతో మంచి కమ్యూనికేషన్ సమన్వయం కలిగి వివిధ కేసులలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, శిక్ష పడేలా ఫిర్యాది, సాక్షులకు గైడ్ చేయాలని అన్నారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ కోర్ట్ డ్యూటి పోలీసు అధికారులు వారానికి ఒక్కసారి సంబంధిత యస్‌హెచ్‌ఓలతో కోఆర్డినేషన్ మీటింగ్ పెట్టుకొని, వివిధ కేసులల్లో సమన్లు, కేసు ప్రాపర్టీ వంటి అంశాల గురించి చర్చించాలని అన్నారు. డ్యూటి పరంగా ఎలాంటి సమస్యలున్న నేరుగా నా దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని అన్నారు. వివిధ కేసులలో సైంటిఫిక్, ఎలక్ట్రానిక్ సాక్షాదారాలు చాలా కీలకం అని, ఈ సాక్షాదారణ వలన నిందితులను తప్పించుకోవడానికి అవకాశం లేదని ప్రతి కేసులో సైంటిఫిక్ వీడియో ఫోటోగ్రఫీ చాలా కీలకమన్నారు. అవన్నీ చూపించి కోర్టులో నేరస్తులకు శిక్ష పడే విధంగా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐలు రామ్‌లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్సైలు, కోర్ట్ డ్యూటి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు బిజెపి నాయకుల వినతి

నిజమైన అర్హులకు ఇల్లు రాకపోతే ఆందోళన తప్పదు : బిజెపి రాష్ట్ర నాయకులు కెంచె శ్రీనివాసులు

కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న బిజెపి నాయకులు

నారాయణపేట టౌన్, మే 26 ప్రభాతవార్త : అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలనీ బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కెంచె శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాక అర్హులు చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కోటకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళను పేదలకు నిజమైన అర్హులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారని ఆరోపించారు. ఇదివరకే తీసిన టువంటి అర్హుల జాబితాలో పేదల పేర్లు ముందు ఉన్నప్పటికిని వారికి కాకుండా వేరే వ్యక్తులను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు మాత్రమే కేటాయిస్తామని చెప్పి మంత్రులు ముఖ్యమంత్రి చెప్తూ ఉంటే నారాయణపేట జిల్లాలో ఈ విధంగా జరగడం బాధాకరమన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే కోటకొండ గ్రామానికి వచ్చి నిజమైన అర్హులు ఎవరో విచారణ చేసి ఇల్లు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తూదన్నారు. ప్రభుత్వాలు ఇదే విధంగామొండిగా ముందుకెళ్తామంటే రాబోయే రోజులలో ఈ మండలానికి సంబంధించి నటువంటి నిజమైన అర్హులని తీసుకొచ్చి కలెక్టర్ ఆఫీస్ ముట్టడి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కొంగరి రాములు, చెన్నప్ప యాదవ్, రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, రాజుల భగవాన్ శంకర్, వేపుర్ రవికుమార్, కావలి నరసింహులు, బొక్కి బాలరాజ్, సాకలి నవీన్, ఊట్కూరు సంతోష్, ఈగలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భూమి హక్కు దారులకు న్యాయం చేయండి సారూ..

జిల్లా కలెక్టర్‌ను వేడుకున్న బాధితురాలు టి. పరమేశ్వరి

గద్వాల, మే 26, ప్రభాతవార్త: నిజమైన భూమి హక్కు దారులకు న్యాయం చేయండి సార్ అంటూ జిల్లా కలెక్టర్ కు ప్రజా వ సవాణిలో మహిళా పరమేశ్వరి మోరపెట్టు కున్నారు. గతం లో కూడా పలుమార్లు అర్జి పెట్టుకున్నామన్నారు. నకిలీ పత్రాలతో ప్రభుత్వ పథకాలు అందుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. వివరాల్లోకి వెళితే.. గద్వాల పట్టణానికి చెందిన టీ. పరమేశ్వరి గత 23 సంవత్సరాల క్రితం పరమాల గ్రామ శివారులో గల సర్వే నంబర్ 134, 135, 136, 137లలో 12 ఎకరాల 31 గుంటల వ్యవసాయ పొలం కొనుగోలు చేసి పొజిషన్ లో ఉంటూ సాగు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. అట్టి భూమిని కొనుగోలు చేసిన నాటి నుంచి నేటి వరకు మేము పొజిషన్ లో ఉంటూ సాగు చేసుకుంటూ పంటలు వేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. అయితే ఈ మధ్యకాలంలో కొందరు వ్యక్తులు ఇట్టి పొజిషన్ లో కొందరు భూ కబ్జాదారులు ఫేక్ పాస్ బుక్కులు సృష్టించి రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ వంటివి లబ్ధి పొందుతూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. అయితే గత కొన్ని రోజుల క్రితం ఇట్టి భూమికి సంబంధించి పూర్తి సర్వే చేయించామని అట్టి సర్వేలో సమాచారం మాకే అనుకూలంగా వచ్చిందని పొజిషన్‌లో మేము ఉన్నామని అధికారులు నిర్ధారించారని బాధితురాలు తెలిపారు. సర్వే చేసిన సమాచార డాటాను ఇట్టి విషయంలో వాస్తవాలను జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని జరుగుతున్న మోసాలను హైకోర్టు ఆఫ్ తెలంగాణ వారికి కూడా తెలపడం జరిగిందని అట్టి వాటిపై చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కి తాసిల్దార్ కి ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు బాధితురాలు పరమేశ్వరి. ఇట్టి భూమికి సంబంధించి గ్రౌండ్ రిపోర్టును హైకోర్టుకు సమర్పించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఒకసారి సర్వే చేయించిన తర్వాత మళ్లీ మళ్లీ సర్వే చేయించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఒకసారి సర్వే చేసిన భూమిలో పదేపదే సర్వేచేయించడంలో భూకబ్జాదారులకు పరోక్షంగా రెవిన్యూ అధికారులు సహాయపడుతున్నారన్న విషయాన్ని ఆమె తెలిపింది. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నిజమైన భూమి హక్కు కలిగిన మాకు న్యాయం చేయాలని, భూమి కబ్జా చేసి ఫేక్ డాక్యుమెంట్లను సృష్టించి ప్రభుత్వ పథకాలు పొందుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు బాధితురాలు టీ పరమేశ్వరి. ఇట్టి విషయంపై అనేక సందర్భాలు జిల్లా కలెక్టర్ కి తాసిల్దార్ కి అర్జీ పెట్టుకున్నట్లు వారు తెలిపారు.

తనకు న్యాయం చేయాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న పరమేశ్వరి

వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఐదు రోజులపాటు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
- ప్రజావాణికి 116 ఫిర్యాదులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, మే26 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 116 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించి పలు అంశాలపై సూచనలు చేశారు. వర్షా కాలంలో వ్యాధులు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రత లోపం, నీరు నిల్వ ఉండడం కారణంగా దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, తదితర వ్యాధులు, నీటి కలుషితం వలన డయేరియా తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అన్నారు. వచ్చే 5 రోజుల పాటు విస్తృతంగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మున్సిపాలిటీ, పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణాలలో, గ్రామాల్లో, రోడ్ల వెంబడి, ముఖ్యంగా పట్టణంలలో ఓపెన్ ప్లాట్‌లలో చెత్తను తొలగించాలని అన్నారు. అదేవిధంగా మురుగు నీటి కాలువలను శుభ్రం చేయాలని అన్నారు త్రాగు నీటి వనరులు క్లోరినేషన్ చేయాలని, త్రాగు నీటి సరఫరా పైపు లైన్‌లు లీకేజి లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ, పంచాయతీ అధికారులను ఆదేశించారు. సూచించారు. దోమలు నివారణకు ఫాగింగ్ చేయాలని సూచించారు. విద్యుత్ పోల్‌లు, విద్యుత్ సరఫరా తీగలు, చెట్లు అడ్డం లేకుండా చూడాలని కోరారు. చెరువులు, కుంటలు వరద నీరు చేరి గండి పడితే తగిన చర్యలు తీసుకునేలా ఇరిగేషన్ అధికారులు, రోడ్లు తెగిపోతే అర్‌అండ్‌బి, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్లడ్ రిపేర్ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం కింద ఆయా మండలాలలో పెండింగ్ దరఖాస్తులు బ్యాంకర్ల ఆమోదంతో వెంటనే పంపించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గ్రౌండింగ్ వేగవంతంచేయాలని ఆదేశించారు. వర్షాల వలన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలులో రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా చూడాలని డిఆర్‌డిఓ, డిసిఓలను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేసి తూకం వేసిన తర్వాత మిల్లులకు వెంటనే రవాణా చేయాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సిఈఓ వెంకట రెడ్డి, డిఆర్‌డిఓ నర్సింహులు, డిసిఓ శంకరా చారి, ఆర్‌డిఓ నవీన్, నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన

టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

వనపర్తి క్రైమ్, మే26 ప్రభాతవార్త: జిల్లాలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా స్థాయి సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభవుతున్నందున రైతులు విత్తనాలు నాటేందుకు సమాయత్తం అవుతుంటారని, పొరపాటున నకిలీ విత్తనాలు కొనుగోలు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అందువల్ల జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాలు, ప్యాకింగ్ చేయని, లేబుల్ లేని విత్తనాలు అమ్మడానికి వీలు లేదని హెచ్చరించారు. టాస్క్‌ఫోర్స్ అధికారులు జిల్లాలోని అన్ని విత్తనాలు అమ్మే షాపులు, డీలర్ షాపులను తనిఖీ చేసి ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉంటే కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు చాలా ఖరీదైనవి ఉండటం వల్ల నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్‌లో గాని రైతులకు బ్రోకర్ల ద్వారా అమ్మే ప్రమాదం ఉందన్నారు. హ్యాషన్ హౌస్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు డీలర్ షాపులను తనిఖీ చేసి సీడ్ ప్యాకెట్‌లను తనిఖీ చేయాలని, ప్యాకెట్ పై జిఈఎసి రిజిస్ట్రేషన్ నెంబర్ ఉండాలని జిఈ ఎసి నెంబర్ లేకున్నా, లూజ్ విత్తనాలు అమ్మకానికి పెట్టిన వెంటనే కేసు నమోదు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ కలిగిన డీలర్లు మాత్రమే విత్తనాలు అమ్మాలని ఇతరులు విత్తనాలు అమ్మడానికి వీలు లేదన్నారు. లైసెన్స్ లేని వారు విత్తనాలు అమ్మినా, నకిలీ విత్తనాలు అమ్మినా సీడ్ యాక్టు 1966, సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983, ఈపి యాక్టు 1986 ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో రైతులు వరి పంట మాత్రమే కాకుండా ఇతర వాణిజ్య పంటల సాగు చేసే విధంగా ప్రోత్సహించాలనికలెక్టర్ మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు దొడ్డు రకం కాకుండా సన్న రకం మాత్రమే సాగు చెస్ విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు నకిలీ విత్తనాల పై అవగాహన కల్పించడమే కాకుండా పంట రైతులకు పంట మార్పిడి పై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర రావు, ఏడి ఎ. చంద్ర శేఖర్, మున్నా, సిఐలు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

మంచి నడవడికతో సమాజంలో గౌరవం పొందాలి

- రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణచివేస్తాం
- నేరచరిత్ర కలిగిన వారిపై పోలీసుల ప్రత్యేక నిఘా
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- జిల్లాలో రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

వనపర్తి క్రైమ్, మే 26 ప్రభాతవార్త: సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దసంతో రౌడీయిజం చేస్తూ డబ్బులు వసూలు చేయడం, పదే పదే దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్న రౌడీలను, దొంగలలు, సమాజంలో మంచి నడవడికతో జీవిస్తూ అందరి ఆదరణ గౌరవాన్ని పొందాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలోని నేర చరిత్ర కలిగిన 85 మంది రౌడీషీటర్లు 75 మంది సస్పెక్ట్ షీటర్లతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని మంచి నడవడికతో బ్రతకాలని పలు సూచనలు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ సాధారణ ప్రజా జీవనానికి ఇబ్బంది సృష్టిస్తే అలాంటి వారిపై, రౌడీషీట్లు సస్పెక్ట్ షీట్లు పోలీస్టేషన్లో రికార్డుల్లో నేర చరిత్రను తెరుస్తామని, అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని ఎస్పీపేర్కొన్నారు. వనపర్తి జిల్లా పరిధి లో సత్ప్రవర్తన కలిగి ప్రశాంవంతమైన జీవితంతో పాటు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలపాలలో పాల్గొనకుండా సాధారణ జీవితాన్ని గడుపుతున్న వివిధ పోలీస్టేషన్లలో నేరచరిత కలిగిన రౌడీ షీటర్లను, సస్పెక్ట్ షీటర్లను గుర్తించి వారిపై పోలీసు అధికారులు కసరత్తు చేసి పోలీసు రికార్డులలో నేర చరిత్రను తొలగించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. భవిష్యత్తులో నేర చరిత్ర ఉన్నా వ్యక్తులు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. అలాగే ఏదైనా, ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని అన్నారు. ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ సీఐ, రవిపాల్, సీసీఎస్ ఎస్సై, జయన్న, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి

- విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

అక్షరవనాన్ని సందర్శించిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

కల్వకుర్తి, మే26 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పేర్కొన్నారు. సోమవారం ఆయన జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళితోపాటు సభ్యులు డాక్టర్ చారగొండ వెంకటేష్, జోష్నా రెడ్డి, శివారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు .కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించేందుకు కావలసిన మౌళిక వసతులను కల్పిస్తామని వారన్నారు. ప్రతి పేద తల్లిదండ్రుల విద్యభారం కావద్దని వారు పేర్కొంటూ కార్పొరేట్ స్థాయిలో సర్కారు బడులలో విద్యను అందించేందుకు కావలసిన వసతులను కల్పించేందుకు అధ్య యనం చేస్తున్నామని వారన్నారు. ప్రభుత్వ పాంశాలల్లో విద్యా ర్థులకు అందే చదువు ఉపాధ్యాయులు చెప్పే విధానం తదితర అంశాలపై సమగ్రంగా పరిశోధన చేసి లోపాలను సవరించి సర్కారు బడికి వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యా కమిషన్ నిరంతరంగా పనిచేస్తుందని వారి సందర్భంగా అన్నారు. అదే విధంగా కల్వకుర్తి పట్టణ సమీపంలోని వందేమాతరం ఫౌండేషన్ అక్షర వనం విద్యా పరిశోధనాలయంగా ఉందని కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పేర్కొన్నారు. అక్షర వనంలో విద్యార్థుల సమగ్ర వికాసాభివృద్ధికి చేపడుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యతోపాటు విద్యార్థులకు బోధన, బోధనేతర అంశాలపై ఉపాధ్యాయులు చూపించే విధానాన్ని వారు సమీక్షించారు.

తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

తహల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నారాయణపేట, మే 26 ప్రభాతవార్త : నిరుపేదలకు ఉచిత విద్య అందించేలా ప్రైవేట్ పాఠశాలలపై యజమానాలపై ఒత్తిడి తేవాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి. నారాయణ పేట్ పట్టణంలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు, పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు. కొన్ని పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్లేగ్రౌండ్ లేకుండా ఫస్ట్ ఫ్లోర్‌పై నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ఫీజులను నియంత్రించి, నిరుపేదలకు 25ఉచిత విద్య అందించేలా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను ఒప్పించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బీసీ జాగ్రత్త సేన ఆధ్వర్యంలో నారాయణ పేట మండల తహసిల్దార్ అమర్నాథ్ కృష్ణ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, అసెంబ్లీ అధ్యక్షులు బొడ్డు గణేష్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగూని అశోక్‌యాదవ్, సాయిలు పాల్గొన్నారు.

మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న హౌసింగ్ పీడీ, ఎంపీడీఓ

గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న హౌసింగ్ పీడీ, ఎంపీడీఓ తదితరులు

భూత్పూర్, మే 26, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూత్పూర్ మండల పరిషత్ అధికారి ప్రభాకరచారితో పాటు ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని భట్టుపల్లి గ్రామానికి మొత్తం 42 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇందులో 32ఇళ్లు నిర్మాణాలు చేపట్టగా, 13ఇళ్లు బేస్‌మెంట్ లెవల్ పూర్తి చేసుకున్నాయి. బేస్‌మెంట్ లెవల్ పూర్తిచేసుకున్న 13మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రు.లక్ష చొప్పున వారి అకౌంట్‌లో జమ అయ్యాయి. గ్రామానికి చెందిన 13మంది ఇందిరమ్మ లబ్ధిదారులతో మంత్రి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ ప్రభాకర్ మాట్లాడుతూ భట్టుపల్లి గ్రామానికి మంజూరైన 13ఇందిరమ్మ ఇళ్లపునాదులు(బేస్‌మెంట్లు) పూర్తయ్యాయని మంత్రికి వివరించారు. బేస్‌మెంట్ బిల్లుఒక్కో లబ్ధిదారునికి రు.లక్ష వారిఅకౌంట్లో జమ అయ్యా యని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గృహనిర్మాణశాఖ పీడీ విద్వంభాస్కర్, హౌసింగ్ఎఈ రామ్‌కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు. లబ్ధిదారులలో ఒకరైన భట్టుపల్లికి చెందిన సభావత్‌జుమ్ని మం